# గులాబీ జెండాతోనే సంక్షేమం

- హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం
- ఆరు నెలల్లోనే అబాసుపాలై, విశ్వాసం పోగొట్టుకున్నది
- బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ప్రజల్లో ఆసక్తి
- స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నరు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్, పక్కన పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, చల్మెడ లక్ష్మీనర్సింహరావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాయకులు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): సకల జనుల సంక్షేమాన్ని కాంక్షించేది గులాబీ జెండా నేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆనాటి జలదృశ్యం నుంచి నేటి ఎల్కతుర్తిలో రజతోత్సవం దాకా గులాబీ జెండా పోరుబాట పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తున్నదని, స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బహిరంగ సభ దిగ్విజయం కావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం తెస్తామని చెప్పి సాధించి చూపించిన మహానాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. తొమ్మిదేళ్ల పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రశంసించారు. తెలంగాణ సాధన కోసం పోరాడింది గులాబీ జెండానేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన పోరాటం సమయంలో దేశంలో ప్రధానిగా ఇందిరాగాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హయాంలో 360 మంది విద్యార్థులను కాల్చివేసి, ఇనుపబూట్లతో తొక్కి ఉద్యమాన్ని అణిచివేశారన్నారు. అయినప్పటికీ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ప్రజల్లో చెదిరిపోలేదన్నారు. 2001లో వరంగల్ కోర్టులో తాను న్యాయవాదిగా పనిచేస్తున్న రోజుల్లో ఏ పత్రికలో చూసినా తెలంగాణ పోరాటం గురించే వార్తలు వస్తుండేవన్నారు. రైతుల ఆత్మహత్యలు, మావోయిస్టులంటూ యువకుల్ని కాల్చిచంపిన వార్తలతో అలజడి ఉండేదన్నారు. తెలంగాణలో రక్తపాతం చూసి ఎందుకు ఈగోస అంటూ తీవ్రంగా బాధపడ్డ కేసీఆర్ పట్టుబట్టి రాష్ట్ర సాధనకు నడుంకట్టారని గుర్తు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నీళ్లు, నిధులు, నియామకాల గురించి కేసీఆర్ నాయకత్వాన పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతనే రాష్ట్రం ఏర్పాటైతేనే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా పార్లమెంట్‌లో బిల్లు పాసైతేనే రాష్ట్రాలు ఏర్పాటవుతాయనే విషయాన్ని గుర్తించి చాలా మంది మేధావులు, మిత్రులు, రాజకీయ నాయకులతో చర్చించి పార్టీని స్థాపించినట్లు పేర్కొన్నారు. 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని జలదృశ్యంలో జెండా ఎగురవేసి తెలంగాణ సాధన కోసం ఉద్యమించారని గుర్తు చేశారు. ఆనాడు తెలంగాణ ఉద్యమకారుల్లో అపనమ్మకాన్ని సృష్టించి దుష్ప్రచారం చేశారని, అవమానకర మాటలతో ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు చేశారన్నారు. పార్టీ పెట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. ఎన్నో ఉద్యమాలు, అనేక మంది త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలించి, రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాలతో ముందుకు నడిపించి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకొచ్చారని చెప్పారు. గులాబీ జెండానే తమకు అండగా ఉంటుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే ఆబాసు పాలైందని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పోయిందని, కాంగ్రెస్, బీజేపీలు అనేక సార్లు తమ పార్టీల పేర్లు మార్చుకున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, వేములవాడ బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు బొల్లి రామ్మోహన్, కుంబాల మల్లారెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



మొదటి సంవత్సరం విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

## 'అల్ఫోర్స్' జయకేతనం

- అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయిలో సత్తా
- విద్యార్థులను అభినందించిన చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22: ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ మేరకు విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అభినందన సభకు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందిస్తే సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని చెప్పడానికి నేటి ఫలితాలే నిదర్శమన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషితోనే ఇలాంటి ఘన విజయాలు సాధ్యమని తెలిపారు.

### సెకండియర్‌లో రాష్ట్రంలో అగ్రగామిగా..

ఇంటర్మీడియట్ సెకండియర్ బైపీసీలో జే అంజన 997 మార్కులు సాధించి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని నరేందర్‌రెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన 11మంది విద్యార్థులు 990, ఆపై మార్కులు సాధించడం గర్వంగా ఉన్నదన్నారు. అలాగే, ఎంపీసీలో కే రుత్విక్ 996 మార్కులతో రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలిచాడన్నారు. పీ శ్రీనిత్యరెడ్డి 995, ఎం రుత్విక 995, ఏ లక్ష్మీప్రసన్న 995, ఎస్ సేవిత 994, వీ ఋషికేష్ 994, ఎం అక్షత 994, వీ సాహితీ 994, ఎస్ కార్తికేయ 994, జీ లక్ష్మీప్రసన్న 994, కే వర్షిణి 994, ఎం కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నత స్థానంలో నిలిచారన్నారు. 128 మంది విద్యార్థులు 990 పైన మార్కు లు సాధించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అలాగే, తమ కళాశాలలకు చెందిన 2,293 మంది విద్యార్థులు 900 ఆపై మార్కులు సాధించడం ఒక మైలురాయి అని చెప్పుకొచ్చారు. ఎంఈసీ విభాగంలో వీ అక్షయ్యవర్ధన్ 988, వీ రిషిత 988 మార్కులు సాధించారని, సీఈసీలో బీ గ్రీష్మ 987 మార్కులు సాధించినట్లు చెప్పారు.

### జూనియర్ ఇంటర్‌లో..

ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో మొత్తం 20మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారని విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్ లహరి, హఫ్సహస్నాన్, తహూరా నూర్, టీ అన్వితరెడ్డి, సీహెచ్ అమటౌరాజ్, పీ కీర్తిశ్రీ, జే ప్రసూనాశ్రీ, ఎన్ కృష్ణవేణి, జీ తరుణ్, డీ నాగసాగర్, జే ప్రణవ్జ, జీ సూర్యప్రకాశ్, ఏ శశివర్ధన్‌రెడ్డి, ఎల్ హాసిని, ఎం శ్వేత, కే పల్లవి, కే అనుపమ, ఏ నిచిత, జి తరుణ్, జీ లక్ష్మిప్రియ 468మార్కులు సాధించారన్నారు. 66మంది విద్యార్థులకు 467 మార్కులు వచ్చాయన్నారు. బైపీసీలో నభిలాతరీమ్‌కు 438, జోహ మహవీష్ 438, సామాపిరదోష్ 438 మార్కులు సాధించారన్నారు. పది మంది విద్యార్థులు 437 ఆపై మార్కులు సాధించారన్నారు. ఎంఈసీలో ఆర్ చిద్విలాస 491, బీఈసీలో పీ భవజ్ఞ 493 మార్కులు సాధించారని తెలిపారు.

## కోటా రెజోనెన్స్ సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22 : కరీంనగర్ కోటా ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెజోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డీ అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అతి తక్కువ మంది విద్యార్థులతో రాష్ట్ర స్థాయి మార్కులు, అత్యధిక పాస్ పర్సంటేజ్‌తో చరిత్ర సృష్టించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఎంపీసీ విభాగంలో కళాశాల చెందిన టీ భావన, జీ సాయి అక్షిత్, కే సహన శ్రీ, యూ అహన్య, ఎంన్ శ్రీ అక్షిత, పీ సంజన 467 మార్కులు సాధించారన్నారు. అలాగే కే కీర్తన, ఎం అక్షయ, కే అక్షయ్ వర్ధన్, బీ సహస్ర శ్రీ, టీ విజయ్ వర్ధన్, ఎం నివ్య రెడ్డి, కే సాత్విక్, సీహెచ్ హస్య రెడ్డి 466 మార్కులు పొందారన్నారు. అలాగే, 465 మార్కులు ఏడుగురు, 464 మార్కులు పది మంది విద్యార్థులు సాధించారన్నారు. కళాశాలకు చెందిన 62 మంది విద్యార్థులు 460 పైగా మార్కులు సాధించడం సంతోషంగా ఉన్నదన్నారు. అలాగే, బైపీసీ విభాగంలో ఎం శ్రీష 436, బీ సాయి త్రిపుర 435, వైవంశీక, ఏ సంజనా నాయక్, ఎం తేజస్వి 432 మార్కులతో పాటు ఎనిమిది మంది 430 ఆ పైన మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఎం శ్రినిత, ఎస్ శృతి 987 మార్కులతో పాటు ఆరుగురు విద్యార్థులు 980 ఆ పైన మార్కులు పొందారని చెప్పారు. కళాశాలకు చెందిన విద్యార్థులు 92 శాతం పాస్ పర్సంటేజ్ సాధించి, కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక పాస్ పర్సెంటేజ్ సాధించిన ఏకైక విద్యాసంస్థగా నిలిచిందని వివరించారు.



## 'శ్రీ చైతన్య' విజయభేరి

విద్యార్థులను అభినందిస్తున్న రమేశ్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కరీంనగర్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాశాల ప్రాంగణంలో ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలువడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రమంలోనే కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపీసీలో ఆర్ వైష్ణవి 993, ఏ లాస్వికా 992, జీ శ్రీనిత్య 991, పీ భరత్‌రెడ్డి 991, ఇ అకిరానందన్ 991, బైపీసీలో ఏ అభ్యుదయ 994, ఎన్ భార్గవి 992, పీ స్ఫూర్తిశ్రీ 990, బీ రోహిత్ 990. సీఈసీలో ఏ మధుమిత 961, ఎంఈసీలో మెరుగు భానుప్రకాశ్ 951 సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే, ఫస్టియర్ ఎంపీసీలో ఏ లక్ష్మీహసిని 468, జీ శ్రీహిత 467, పీ హాసినిరావు 467, ఎం సాత్విక 467, జీ శ్రీనిధి 467, కే మైత్రి 467 మార్కులు సాధించారని చెప్పారు. కళాశాలకు చెందిన 22మంది విద్యార్థులు 466, 14మంది విద్యార్థులు 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీలోలో ఈ అఖిల 437, ఔష సినివాసన్ 437, ఎస్ విఘ్న 436, వీ లహరి 436, ఆర్ అక్షయశ్రీ 436, సీహెచ్ కార్తీక్ 436 సాధించారని, 13మంది విద్యార్థులు 430పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసీలో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470, సీఈసీ విభాగంలో టీ హరిణి 492. కే అంజలి 491మార్కులు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి

## ట్రినిటీ విజయఢంకా

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22 : ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయఢంకా మోగించాయని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. సత్తా చాటిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాలల విద్యార్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ, కచ్చితమైన ప్రణాళికతో సిలబస్ పూర్తి చేసి తగినంత సమయం రివిజన్ కోసం ఉపయోగించడం వల్లే విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడానికి వీలైందన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒత్తిడిలేని విద్యా విధానం తమ ప్రత్యేకతని, విద్యార్థుల్లో వెనుకబాటుతనాన్ని గుర్తించి సరిచేయడం ద్వారా ఉత్తమ మార్కులు సాధించడం వీలైందని తెలిపారు. ఈ క్రమంలోనే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో 470కి జీ మధురిమ 468, డీ సిరి వైష్ణవ్య, ఆర్ ఉమాదేవి, వికాశ సాహి, కే శశాంక్, ఎ లహరిక, ఈ అనూష, బీ వైష్ణవి, వీ అర్చన, మేకల వైష్ణవి, ఏ హారిక, కే శ్రీవర్ష, ఎస్ శ్రీజ, పీ రిషిక, జీ శరణ్య, ఫబిత ఐనాయత్, ఏం రశ్మిత, జీ నేహ, పీ నిఖిత 18 మంది విద్యార్థులు 467 మార్కులు, 45 మంది 466 పైన, 67 మంది 465 మార్కులపైన సాధించారన్నారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో పీ సహస్ర, ఎల్ హేమ నందిని 440 మార్కులకు 438 మార్కులు సాధించారని, జీ సౌమ్య, కే విజయలక్ష్మి, సీహెచ్ హాసిని ముగ్గురికి 437 మార్కులు, 16 మంది విద్యార్థులకు 436 మార్కులు, 21 మంది విద్యార్థులు 435 మార్కులు సాధించారన్నారు. సీఈసీ విభాగంలో వై వైష్ణవి 496 మార్కులు, డీ రాహుల్ 490 మార్కులు, ఆర్‌పీ దీపిక 490 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఎంఈసీ విభాగంలో భువనవిజయ్ 479 మార్కులు, ఏ శ్రావణి 467 మార్కులు పొందారని వివరించారు. అలాగే, ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో వీ రశ్మిత 995, జీ అజయ్, బీ హితేష్, సీహెచ్ బాలాజి, ఎం సంధ్య, కే ప్రణతి, కే సాయి సంహిత మొత్తం ఆరుగురు 994 మార్కులు, 11 మంది విద్యార్థులు 993 మార్కులు, 21 మంది 992 మార్కులు, 27 మంది 991 మార్కులు, 30 మంది విద్యార్థులు 990 మార్కుల పైన సాధించారని చెప్పారు. రెండో సంవత్సరం బైపీసీ విభాగంలో డీ జోత్స్నశ్రీ 996, వీ మహతి, కే పల్లవి 994 సాధించారన్నారు. నలుగురు విద్యార్థులు 993 మార్కుల పైన, ఏడుగురు విద్యార్థులు 992 మార్కులపైన, 12 మంది 991 మార్కులపైన 16 మంది 990 మార్కులపైన సాధించారని చెప్పారు. రెండో సంవత్సరం సీఈసీలో విభాగంలో ఏ శృతి 981, ఎంఈసీ విభాగంలో దేశక శర్మ 980 మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.

## నేడు పెద్దపల్లి జిల్లాకు ఎమ్మెల్సీ కవిత



పెద్దపల్లి, ఏప్రిల్ 22 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. సాయంత్రం 4గంటలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడనున్నారు. 5 గంటలకు గోదావరిఖనిలో జరిగే శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణమహోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. 5.30గంటలకు గోదావరిఖని టీబీజీకేఎస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు.











